Digital, tmedia.net.in
# టీ-మీడియా
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 130
సంచిక : 245
పేజీలు : 3
ఆదివారం, మే 17, 2026
GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

## కళలు సృజనాత్మకతను వెలికి తీస్తాయి

### విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్. శంభు ప్రసాద్



**టీ మీడియా ,మే 16, భద్రాద్రి కొత్తగూడెం:** కళలు విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయటానికి మూలమని, విద్యార్థులు వీటిని నిరంతరం సాధన చేయడం ద్వారా మంచి ప్రతిభను ప్రదర్శించవచ్చుని జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్. శంభు ప్రసాద్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో మే 11 నుండి జరుగుతున్న విద్యా వారోత్సవాలలో భాగంగా ఈరోజు జిల్లా స్థాయిలో కళలు, హస్తకళలు, సాంస్కృతిక కార్యక్రమాల దినోత్సవం కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి 70 మంది విద్యార్థులు పాల్గొని డ్రాయింగ్, క్రాఫ్ట్, మరియు సాంస్కృతిక ప్రదర్శనల పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమ ముగింపు ఉత్సవానికి

మిగతా 3లో

# ప్రతి గింజా కొంటాం

## తరుగు పేరుతో ఇబ్బందిపెడితే కఠిన చర్యలు
## – జిల్లా కలెక్టర్ అంకిత్

**టి మీడియా, మే 16,భద్రాద్రి కొత్తగూడెం:** రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. జిల్లాలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు .రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన 167 కొనుగోలు కేంద్రాలకు 167 మంది ప్రత్యేక అధికారులను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొనే సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి జాప్యం చోటుచేసుకోకుండా ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నారని వెల్లడించారు.ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారిస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, తార్పాలిన్లు, తూకం యంత్రాలు, హమాలీలు, రవాణా సదుపాయాలు తదితర అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. రైతులు తీసుకువచ్చే ధాన్యం, మొక్కజొన్నను వేగవంతంగా కొనుగోలు చేసి వెంటనే నిల్వ కేంద్రాలకు తరలించే విధంగా సమన్వయ చర్యలు చేపట్టామని తెలిపారుజిల్లాలో మొత్తం 94,198 ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరగగా, సుమారు 2,44,915 మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా వేయబడిందని కలెక్టర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2,400 చొప్పున రైతులకు అందిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాకు సంబంధించి 94,822 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు 11 కొనుగోలు కేంద్రాల ద్వారా 32,546.350 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.కొనుగోలు చేసిన మొక్కజొన్నలో 19,595.350 మెట్రిక్ టన్నులను ఇప్పటికే గోదాములకు తరలించామని, మిగిలిన 12,951 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కూడా త్వరితగతిన తరలించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వలు పేరుకుపోకుండా అవసరమైన రవాణా సౌకర్యాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. లారీల కొరత లేకుండా చర్యలు తీసుకుంటూ నిరంతర లోడింగ్ ప్రక్రియ కొనసాగిస్తున్నామని తెలిపారు.ప్రస్తుతం




జిల్లాలో గన్నీ సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా 6,50,927 గన్నీ బ్యాగులు సిద్ధంగా ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. మొక్కజొన్న నిల్వ కోసం జిల్లాలోని కొదాడ, బాదలాపురం, మత్తంపల్లి, కుక్కడాం, కరేపల్లి,

మిగతా 3లో




# తుమ్మల ప్రస్థానం సమర్థనీయం

**టీ మీడియా, మే 16, ఖమ్మం**
:అఖిల భారత బ్రాహ్మణ (సర్వీస్) నెట్‌వర్క్ కన్వీనర్ శనగపాటి మురళీకృష్ణ తుమ్మల నాగేశ్వరావు 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానానికి పైలాన్ ఏర్పాటు చేయాలని బహిరంగంగా సమర్థించారు. ఖమ్మం జిల్లాలో కనెక్టివిటీ రోడ్లు, మౌలిక వసతుల అభివృద్ధిలో తుమ్మల పాత్రను ఆయన గుర్తు చేశారు.మురళీకృష్ణ ప్రస్తావించిన ముఖ్య అంశాలు:

1. **తుమ్మల సాధించిన అభివృద్ధి :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో వచ్చిన అవకాశాలను ఉపయోగించి కనెక్టివిటీ

మిగతా 3లో





## పామాయిల్ తోట దగ్ధం.. రైతుకు రూ.లక్ష నష్టం

### సర్కార్ ఆదుకోవాలని వేడుకోలు

**టీ మీడియా మే 16 , కరకగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం తాటిగూడెం గ్రామానికి చెందిన పోలెబోయిన వెంకటనారాయణ అనే రైతు గత ఏడాది 3 ఎకరాల్లో పామాయిల్ మొక్కలు వేసి సాగు చేస్తున్నాడు. కాగా గుర్తు తెలియని వ్యక్తులు పక్కన అగ్గి పెట్టడంతో మంటలు పామాయిల్ మొక్కలకు అంటుకుని మొక్కలు పూర్తిగా కాలిపోయాయి. పంట ఎదుగుతున్న సమయంలో ప్రమాదవశాత్తు ఇలా జరగడంతో రూ.1 లక్ష మేర నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు, గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.




## బాధితులకు తక్షణమే ఇండ్ల స్థలాలు ఇవ్వాలి'

### రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన

**టీ మీడియా మే 16 , బూర్గంపహాడ్ :** బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం 437/1 రెవెన్యూ భూమిని బయటకు తీసి జాయింట్ సర్వే చేసి గోదావరి వరద బాధితులందరికీ ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని తెలంగాణ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకుడు బొర్రా ఆనంద్, జిల్లా కార్యదర్శి డి.పున్నంచంద్ డిమాండ్ చేశారు. శనివారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలో నాయకులు ప్రగతిశీల మహిళా సంఘం(స్త్రీ సంఘటన), గోదావరి పోరాట కమిటీ వరద బాధితులతో కలిసి భారీ ప్రదర్శన నిర్వహించి డిప్యూటీ తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022 నుంచి ఈ పోరాట కమిటీ ఇండ్ల స్థలాలు, ఇండ్లు కోసం పోరాటం చేస్తుందని ఈ విషయంలో మండల, జిల్లా స్థాయి అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా గోదావరి ముంపునకు గురవుతూ ఇళ్లు, వాకిళ్లు కోల్పోతున్నామని వరద బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వరద ముంపు బాధితులను ఆదుకుని ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్త్రీ సంఘటన మహిళా కార్యకర్తలు, తోలెం మమతక్క, కుంజా సోమమ్మ, సూరక్క, వెంకటేశ్వర్లు, నారాయణ పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి

### - సీపీఐ నేత నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్

**టీ మీడియా, మే 16, కురవి:** పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, సీఎన్‌జీ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.సీపీఐ కురవి మండల సమితి ఆధ్వర్యంలో శనివారం గుడి సెంటర్ వద్ద ధరల పెంపును నిరసిస్తూ ఆటోకు తాళ్లు కట్టి గుంజుతూ వినూత్నంగా నిరసన తెలిపారు."మోడీ అసమర్థ ఆర్థిక విధానాల పాలన ఫలితమే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపు" అని విమర్శించారు. "13 ఏళ్ల పాలనలో పేద ప్రజలకు చేసింది ఏమీ లేదు. పైగా పేదలు మరింత తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనేలా పాలన సాగించారు" అని ఆరోపించారు. "అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్లకు లక్షల కోట్ల ప్రజాధనాన్ని రుణమాఫీల పేరుతో లాభం చేస్తున్నారు" అని అన్నారు."ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి పేద, మధ్య తరగతి ప్రజలు కడుపునిండా తినలేని స్థితికి వచ్చారు. ఇలాంటి సమయంలో కేంద్రం సంక్షేమ చర్యలు చేపట్టకుండా ఇంధన ధరలు పెంచడం వల్ల రవాణా రంగంతో పాటు అన్ని సరుకుల ధరలు పెరుగుతాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు.ధరల పెంపును నిరసిస్తూ సీపీఐ ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు.



# లైసెన్స్డ్ సర్వేయర్లకు విస్తృత ఉపాధి అవకాశాలు

### . జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### -భూ భారతీ పోర్టల్ మ్యాపింగ్,

### రిజిస్ట్రేషన్ల ద్వారా ఆదాయం



**టి మీడియా ,మే 16, ఖమ్మం:** లైసెన్స్డ్ సర్వేయర్లకు భవిష్యత్తులో విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి లైసెన్స్డ్ సర్వేయర్లతో పలు అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా లైసెన్స్డ్ సర్వేయర్లు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చి తమకు శిక్షణ, అప్రెంటిస్‌షిప్ పూర్తి చేసిన తర్వాతే లైసెన్స్‌లు జారీ చేశారని తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి ప్రస్తుతం భూ భారతీ పోర్టల్ మ్యాపింగ్ ప్రక్రియ అమలులోకి వచ్చిందని, తిరుమలాయపాలెం మండలంలో రీ సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆ ప్రక్రియలో కొంతమంది లైసెన్స్ సర్వేయర్లను వినియోగిస్తున్నామని, భవిష్యత్తులో భూముల కొనుగోలు, రిజిస్ట్రేషన్ల సమయంలో మ్యాపింగ్ విధానం అమలులోకి వస్తుందని, కూసుమంచి గ్రామంలో పైలట్ ప్రాజెక్టుగా ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో అన్ని గ్రామాల్లో అమలు చేస్తామని, దీంతో లైసెన్స్ సర్వేయర్లకు పని, ఆదాయం లభిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉపాధి అవకాశాల కల్పనపై సానుకూలంగా ఉందని, దీనికి కొంత సమయం అవసరమని తెలిపారు. రీ సర్వే సమయంలో అవసరాన్ని బట్టి లైసెన్స్ సర్వేయర్లను వినియోగిస్తామని రిజిస్ట్రేషన్ల సమయంలో కూడా ఆదాయం వచ్చే అవకాశాలు ఉంటాయని చెప్పారు. ప్రైవేట్ వ్యక్తులు సర్వేలు చేయించుకున్నా కూడా సర్వేయర్లకు ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. వ్యవస్థ పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చిన తర్వాత లైసెన్స్డ్ సర్వేయర్లకు క్రమంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.సర్వే ఫీజుల పెంపు అనేది జిల్లా స్థాయిలో తీసుకునే నిర్ణయం కాదని, ప్రభుత్వం నిర్ణయించాల్సిన అంశమని కలెక్టర్ తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ సేవలు అవసరాన్ని బట్టి ఉండే సేవలని చెప్పారు. ప్రస్తుతం రోజుకు 500 నుంచి 600 వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, భవిష్యత్తులో క్రమంగా రెగ్యులర్ పని వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి మండలంలో నెలకు సగటున 200 నుంచి 250 వరకు లావాదేవీలు జరుగుతున్నాయని, భవిష్యత్తులో ప్రతి లైసెన్స్డ్ సర్వేయర్‌కు వారి పనిని బట్టి ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. లైసెన్స్డ్ సర్వేయర్లు ఇచ్చిన వినతులను ప్రభుత్వానికి పంపిస్తామని, కొన్ని విధాన పరమైన నిర్ణయాలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఫీల్డ్‌లో ఎవరైనా తప్పులు చేస్తే వారి లైసెన్స్ రద్దు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో లైసెన్స్డ్ సర్వేయర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పోలంపల్లిలో ఇంధన ధరల పెంపుపై నిరసన

### కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్

**టీ మీడియా,మే16,సింగరేణి(కారేపల్లి:** సింగరేణి మండలం పోలంపల్లి గ్రామంలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ నాయకుడు గుగులోతు తేజ నాయక్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఇంధన ధరల కారణంగా పేద, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో పెరగని ఇంధన ధరలు ఎన్నికలు ముగిసిన వెంటనే పెరగడం ప్రజల్లో అనేక అనుమానాలకు తావిస్తోందని అన్నారు.ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల సమస్యల కంటే కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో రవాణా ఖర్చులు పెరిగి నిత్యావసర వస్తువులు, కూరగాయలు, బస్ ఛార్జీలు, ఆటో సేవల ధరలపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు.దేశ అభివృద్ధి పేరుతో ప్రజల మద్దతు పొందిన బీజేపీ ప్రభుత్వం ప్రస్తుతం ధరల పెంపుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన ఇంధన ధరలను పునఃపరిశీలించి తగ్గించాలని డిమాండ్ చేశారు.ఇంధన ధరల పెంపును వ్యతిరేకిస్తూ నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సింగరేణి మండల నాయకులు పులకాని సత్తిరెడ్డి, రావుల నాగేశ్వరావు, ధరావత్ సక్రు నాయక్, గుగులోతు రాము, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులకు కరాటే శిక్షణ ప్రారంభం : - ఆత్మ రక్షణే లక్ష్యం

**టీ మీడియా,మే16,సింగరేణి(కారేపల్లి):** శనివారం సర్పంచ్ మేదరి వీరప్రతాప్(టోనీ) ఆధ్వర్యంలో చిన్నారులకు కరాటే శిక్షణ ప్రారంభమైంది. సర్పంచ్ మేదరి వీరప్రతాప్ స్వయంగా శిక్షణను ప్రారంభించారు.ఎవరి కోసం: గ్రామానికి చెందిన బాలబాలికలు, యువత కోసం. వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకుని ఈ శిక్షణ ఏర్పాటు చేశారు.సర్పంచ్ చెప్పిన ముఖ్యాంశాలు:పిల్లలు, యువతలో ఆత్మరక్షణ, క్రమశిక్షణ, శారీరక దృఢత్వాన్ని పెంపొందించేందుకు కరాటే ఎంతో ఉపయోగపడుతుంది.కరాటేతో పిల్లల్లో ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి.అదనపు వివరాలు: శిక్షణ అనంతరం పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.పాల్గొన్నవారు: ఉపసర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి, వార్డు సభ్యులు రావుల రాజశేఖర్, సరోజ, మేకల కుమార్, పంచాయతీ సిబ్బంది.మంచి చొరవ. గ్రామ స్థాయిలో పిల్లలకు ఆత్మరక్షణ నేర్పడం వల్ల భవిష్యత్తులో వారికి చాలా ఉపయోగపడుతుంది.

## కేంద్ర సర్కార్ తప్పిదానికి ప్రజలు బలికావద్దు

### పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్ డిమాండ్



**టీ మీడియా,మే16,సింగరేణి(కారేపల్లి):** పెట్రోల్, డీజిల్ ధరల పెంపును కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్ తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న తప్పు నిర్ణయాల వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కారేపల్లిలో ఆయన మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజలపై అదనపు భారాలు మోపుతోందన్నారు.ఇటీవల పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం వల్ల ఇప్పటికే ఇబ్బందుల్లో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలపై మరింత ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు."ఇప్పటికే మూడు రూపాయల భారం ప్రజలపై పడింది.మిగిలిన మొత్తాన్ని వాయిదాల రూపంలో వసూలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది" అని ఆరోపించారు.ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే కేంద్ర ప్రభుత్వం ధరల వసూళ్లు ప్రారంభించిందని విమర్శించారు.ఇంధన ధరల పెంపు కారణంగా ద్రవ్యోల్బణం మరింత పెరిగే ప్రమాదం ఉందని, నిత్యావసర వస్తువుల ధరలు, బస్ ఛార్జీలు, ఆటో ఛార్జీలు తదితర ఖర్చులు పెరిగి సామాన్య ప్రజల నడ్డి విరిగే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.సామాన్య ప్రజలకు భారంగా మారే నిర్ణయాలు తీసుకుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.

## యువకులను రిహబిలేటేషన్ సెంటర్ కు తరలింపు



**టి మీడియా ,మే 16, భద్రాచలం :** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో భద్రాచలం పట్టణంలో గంజాయి అక్రమ రవాణా,గంజాయి సరఫరా చేసే వ్యక్తులపై,సేవించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని భద్రాచలం పట్టణ జక్మీ మడిపల్లి నాగరాజు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం భద్రాచలం పట్టణంలో గంజాయి టెస్టింగ్ కిట్స్ ద్వారా చేపట్టిన తనిఖీలలో నలుగురు యువకులకు పాజిటివ్ రాగా,వారికి కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భద్రాచలం పట్టణంలో గల దక్షత సొసైటీ జిల్లా మత్తు పదార్థాల వ్యసన పునరావాస కేంద్రానికి తరలించడం జరిగిందని సీఐ తెలిపారులి.ఇకపై భద్రాచలం పట్టణంలో విస్తృతంగా మత్తుపదార్థాలు సేవించే వారిపై గంజాయి కిట్స్ ద్వారా తనిఖీలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు.ఎవరైనా గంజాయిని రవాణా చేస్తున్నట్లు గానీ,సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కూడా వెల్లడించారు.మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని,తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో భద్రాచలం పట్టణ ాక్మీ లు స్వప్న, సతీష్, రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



## లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డులను అందజేత

**టి మీడియా, మే 16,భద్రాద్రి కొత్తగూడెం:** ఇటీవల పోలీసులు ఎదుట లొంగిపోయిన మావోయిస్టు పార్టీకి చెందిన వివిధ క్యాడర్లకు చెందిన 10 మంది సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంజూరైన రివార్డులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం అందజేశారు. మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న సమయంలో వారి క్యాడర్ ను బట్టి తెలంగాణ ప్రభుత్వం రివార్డులను ప్రకటించింది. 10 మంది సభ్యులకు గాను మొత్తం రూ 55,60,000/-(యాభై ఐదు లక్షలు) లను ఎస్పీ చెక్కుల రూపంలో అందజేశారు. రివార్డులను అందుకున్న వారిలో స్టేట్ కమిటీ మెంబర్ - 01,డివిజనల్ కమిటీ మెంబర్స్ - 01, ఏరియా కమిటీ మెంబెర్స్ - 06, దళ సభ్యులు - 02 లు ఉన్నారు.ప్రస్తుతం వారి స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. రివార్డులను అందుకున్న సభ్యులకు ఎస్పీ కొన్ని సూచనలను చేశారు.రివార్డుల ద్వారా అందుకున్న నగదును విలాసాలకు ఉపయోగించకుండా, సక్రమ పద్ధతిలో జీవనోపాదికి ఉపయోగపడేలా వాటిని ఖర్చు చేసుకోవాలని సూచించారు.జిల్లా పోలీసులు చేపట్టిన "ఆపరేషన్ చేయూత" కార్యక్రమానికి ఆకర్షితులై లొంగిపోయిన మావోయిస్టులకు జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేసారు. లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసంతో పాటు ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందిస్తున్నామని తెలియజేశారు.




## వల్లభి చెక్‌పోస్ట్‌లో ఆకస్మిక తనిఖీ

**- మొక్కజొన్నల అక్రమ రవాణాపై నిఘా**

**టీ మీడియా, మే 16, ముదిగొండ:**ఆంధ్రా నుంచి తెలంగాణలోకి అక్రమంగా మొక్కజొన్నలు తరలివచ్చి ఇక్కడి మార్కెట్లలో అమ్ముతున్నారనే సమాచారంతో ముదిగొండ మండల అధికారులు అప్రమత్తమయ్యారు.శనివారం ముదిగొండ తహశీల్దార్ రవికుమార్, మండల వ్యవసాయ అధికారి సరిత కలిసి వల్లభి అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా సందర్శించారు.చెక్‌పోస్ట్‌లోని వాహనాల రాకపోకల రిజిస్టర్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.గత కొన్ని రోజులుగా సరిహద్దు దాటి వచ్చిన వాహనాల వివరాలు చెక్ చేశారు.

ప్రస్తుతానికి ఆంధ్రా ప్రాంతం నుంచి ఎలాంటి మొక్కజొన్నల నిల్వలు లేదా రవాణా వాహనాలు ముదిగొండ మండలంలోకి ప్రవేశించలేదని స్పష్టం చేశారు. "స్థానిక రైతుల ప్రయోజనాలను కాపాడటమే మా ప్రథమ ప్రాధాన్యత. ఇతర ప్రాంతాల నుంచి అక్రమంగా పంటలు తరలివచ్చి ఇక్కడి మార్కెట్లను దెబ్బతీయకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు.చెక్‌పోస్ట్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి.నిబంధనలకు విరుద్ధంగా ఇతర రాష్ట్రాల నుంచి మొక్కజొన్నలు, ఇతర పంటలు రాకుండా కఠిన నిఘా పెట్టాలి.నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, విధుల్లో అలసత్వం వహిస్తే సిబ్బందిపై కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రతి గింజా

యెల్లందు, కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి తదితర ప్రాంతాల్లోని శాస్త్రీయ గోదాములను గుర్తించినట్లు తెలిపారు. మొత్తం 41,814 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్న గోదాముల్లో ప్రస్తుతం 19,622 మెట్రిక్ టన్నుల స్థలం వినియోగంలో ఉండగా, ఇంకా 22,192 మెట్రిక్ టన్నుల ఖాళీ నిల్వ స్థలం అందుబాటులో ఉందన్నారు.ధాన్యం తేమ శాతం, తరుగు తదితర అంశాల పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ముఖ్యంగా రైస్ మిల్లర్లు తరుగు పేరుతో అనవసర కోతలు విధించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణలో ఎటువంటి రాజీ ఉండదని తెలిపారు.ఈ ఏడాది జిల్లాలో అధిక స్థాయిలో ధాన్యం దిగుబడి నమోదవుతున్న నేపథ్యంలో నిల్వల కోసం ప్రత్యామ్నాయ స్థలాలను కూడా ప్రత్యేకంగా గుర్తించి సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అందుబాటులో ఉన్న ఫంక్షన్ హాళ్లు, గోదాములు, పాఠశాల భవనాలను తాత్కాలిక నిల్వ కేంద్రాలుగా వినియోగిస్తూ లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు .రైతులు ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే సంబంధిత ప్రత్యేక అధికారులకు లేదా జిల్లా అధికారులకు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ఆరుగాలంశ్రమించి పండించిన రైతుల పంటను ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు.

# సెక్యూరిటీ టెండర్ రద్దు చేయాలి'

**స్థానిక గిరిజనులకే వంద**

**శాతం ఉద్యోగాలు కల్పించాలి**

**ఎల్‌హెచ్‌పీఎస్ డిమాండ్**

**టీ మీడియా మే 16 ,రుద్రంపూర్ :** కొత్తగూడెం సింగరేణి ఏరియాలో కాంట్రాక్ట్/ఔట్ సోర్సింగ్ సెక్యూరిటీ గార్డుల నియామకానికి సంబంధించి "లక్ష్మీ నరసింహ" సెక్యూరిటీ ఏజెన్సీకి కేటాయించిన టెండర్‌ను తక్షణమే రద్దు చేసి, ఏజెన్సీ ప్రాంతంలో చెల్లుబాటు అయ్యే లైసెన్స్ కలిగిన స్థానిక గిరిజనులకే టెండర్ కేటాయించాలని లంబాడి హక్కుల పోరాట సమితి (హ్నూరా) రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఏం శాలెం రాజుకు వినతిపత్రం అందజేశారు. భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్, భూ బదలాయింపు నిషేధ చట్టాలు 1/59, 1/70, పీసా చట్టం-1996 అలాగే 1997 సమతా తీర్పు ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు స్థానిక గిరిజనులకే ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందని పేర్కొన్నారు.లక్ష్మీ నరసింహ" సెక్యూరిటీ ఏజెన్సీ నిర్వాహకుడు గిరిజనేతరుడు కావడంతో, ఆ సంస్థకు ఏజెన్సీ ప్రాంతంలో టెండర్ చెల్లదని తెలిపారు. ఐటీడీఏ భద్రాచలం పరిధిలో లైసెన్స్ పొందిన గిరిజనులకు మాత్రమే ఇలాంటి టెండర్లు కేటాయించాలని కోరారు. సింగరేణి కార్యకలాపాల వల్ల ప్రభావితమవుతున్న గిరిజన గ్రామాల పరిస్థితిని కూడా వారు వినతిపత్రంలో ప్రస్తావించారు. ఓపెన్‌కాస్ట్ గనుల కారణంగా భూగర్భ జలాలు తగ్గిపోవడం, చెరువులు ఎండిపోవడం, పంటలు నష్టపోవడం, పశువులకు నీరు--మేత కొరత ఏర్పడటం, వ్యవసాయ భూములు బీడు భూములుగా మారడం వంటి సమస్యలు తీవ్రమయ్యాయని



పేర్కొన్నారు. అదేవిధంగా బ్లాస్టింగ్‌ల కారణంగా గ్రామాల్లో ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయని ఆరోపించారు.కాబట్టి సింగరేణి ఏరియాకు 12 కిలోమీటర్ల పరిధిలోని ప్రభావిత గ్రామాల స్థానిక గిరిజనులకే సెక్యూరిటీ గార్డుల ఉద్యోగాల్లో 100 శాతం అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు గుగులోత్ కుశ నాయక్, లచ్చు నాయక్, పృథ్వీ నాయక్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 'అరణ్య శ్రీ' కార్యక్రమానికి శ్రీకారం

**గిరిజన మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యం**

**టీ మీడియా, మే 16, చింతూరు:**పోలవరం జిల్లా చింతూరు మండలం గొంది గూడెం గ్రామంలో "అరణ్య శ్రీ -- అటవీ ఆధారిత సమృద్ధి" పేరుతో పైలట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా వెదురు సేకరణ, స్థిరమైన జీవనోపాధి, అటవీ ఆధారిత ఆర్థిక సాధికారత ఈ ప్రాజెక్ట్ ముఖ్య లక్ష్యం. జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్. బొజ్జి రెడ్డి, ఐటీడీఏ పీఓ శుభం నొక్వాల్, ఓఎస్డీ పంకాజ్ మీనా, డీఎఫ్ఓ శివకుమార్ గంగల్ జ్యోతి ప్రజ్వలన చేసి, కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గిరిజనులు సంప్రదాయ నృత్యాలతో ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికారు. కలెక్టర్ గిరిజనులతో కలిసి కొమ్ము ధరించి నృత్యం చేశారు. 'స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర'లో భాగంగా మొక్కలు నాటారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పోలవరం జిల్లాలో 'అరణ్య శ్రీ'కి శ్రీకారం చుట్టాం.పర్యావరణానికి హాని కలగకుండా స్థిరమైన, ఆర్థికంగా లాభదాయకమైన వెదురు సాగు పద్ధతులను అమలు చేస్తున్నాం.రెండు అటవీ ప్రాంతాల పరిధిలో 15 గ్రామాల్లో మొదటి దశ. లక్ష వెదురు మొక్కలు పెంచుతున్నాం. త్వరలో మరిన్ని గ్రామాలకు విస్తరిస్తాం.ప్రాజెక్టు ద్వారా వచ్చే ఆదాయంలో 50% లాభాన్ని ఆయా గ్రామాల స్వయం సహాయక సంఘాల మహిళలకు అందజేస్తాం.వెదురుతో గృహ ఉపకరణాలు, అలంకరణ వస్తువులు, బుట్టలు, కుర్చీలు, హస్తకళ ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్‌పై మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇస్తాం.ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అరణ్యశ్రీ ఎంతగానో ఉపయోగపడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో లభించే వెదురుతో వివిధ ఉత్పత్తులు తయారుచేసి మంచి ఆదాయం పొందవచ్చు.చింతూరు ఐటీడీఏ పరిధిలో పైలట్ ప్రాజెక్ట్‌గా ఏర్పాటు చేయడం సంతోషకరం. మహిళలు అదనపు ఉపాధి, ఆదాయం కోసం ఈ




అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.డీఆర్డీఏ పీడీ డా. దాసరి రత్నాకర్ రావు, తాసిల్దార్ హుస్సేన్, ఎంపీడీవో ఎస్. శ్రీనివాసరావు, డీఎల్పీఓ నరసింగరావు, అటవీ శాఖ అధికారులు, ఐటీడీఏ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్వయం సహాయక సంఘాల మహిళలు, గిరిజన రైతులు పాల్గొన్నారు.ఈ పైలట్ ప్రాజెక్ట్ విజయవంతం చేసి భవిష్యత్‌లో మరింత విస్తృత స్థాయిలో కొనసాగిస్తామని కలెక్టర్ తెలిపారు.

## కళలు  సృజనాత్మకతను వెలికి తీస్తాయి

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యా వారోత్సవాలలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉన్న వివిధ రకాలైన కళలను వెలికితీయటానికి ప్రధానమైన వేదిక అని దీనిని విద్యార్థిని విద్యార్థులందరూ వినియోగించుకుని వారి ప్రతిభను ప్రదర్శింపజేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతి ప్రధానం జరిగింది. సాంస్కృతిక ప్రదర్శనలలో ప్రథమ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మీదేవి పల్లెకు చెందిన కే సరస్వతి, ద్వితీయ బహుమతి కేజీబీవీ జూలూరుపాడు బృందం, తృతీయ బహుమతి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల పాల్వంచకు చెందిన పి జస్విత సాధించగా డ్రాయింగ్ పోటీలో ప్రథమ బహుమతి బూర్గంపాడు రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన ఏ. రూపా దేవి, ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గండుగులపల్లి కి చెందిన టి. శ్రావ్య, తృతీయ బహుమతి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పాల్వంచకు చెందిన డి.జనని సాధించారు. క్రాఫ్ట్ విభాగంలో ప్రథమ బహుమతి బూర్గంపాడు రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన ఏ. సాయి మనస్వి, ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్రరాజులగుట్ట కి  చెందిన కే. భవ్య శ్రీ, తృతీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుజాతనగర్ చెందిన వి. అక్షర సాధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ కార్యదర్శి శ్రీ ఎస్. మాధవరావు, జిల్లా బాలిక విద్య కోఆర్డినేటర్ జే. అన్నామని, జిల్లా సైన్స్ అధికారీ బి. సంపత్ కుమార్, లక్ష్మీదేవి పల్లి మండలం ప్రశాంత్ నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి అజ్మీరా లైలా, వివిధ మండలాల మండల విద్యాశాఖ అధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తుమ్మల ప్రస్థానం సమర్థనీయం

రోడ్లు, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు.  ఆంధ్రప్రదేశ్-తెలంగాణ కనెక్టివిటీరోడ్ అయిన బోనకల్లు రోడ్‌లో అగ్రహారం రైల్వే బ్రిడ్జి కోసం తుమ్మల చేసిన కృషిని ఉదాహరణగా చెప్పారు.

**2. ఎన్టీఆర్ తో ఉన్న అనుబంధం**

నేటి పందిళ్లపల్లి, గాంధీనగర్ కాలనీకి ఎన్టీఆర్ ముఖ్యమంత్రి హోదాలో ఖమ్మం వచ్చినప్పుడు,సిపిఎం  పక్షనేత బోడేపూడి వెంకటేశ్వరావుతో కలిసి తుమ్మల మాట్లాడటానికి  ముఖ్యమంత్రి  కారు డోర్‌కు వేలాడుతూ పందిళ్లపల్లి కాలనీ వరకు వెళ్లారని గుర్తు చేశారు. అప్పుడూ తుమ్మల మంత్రి గానే ఉన్నారు.

**3. జిల్లా అభివృద్ధి కృషి**

సత్తుపల్లి నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ జిల్లాలో తాగునీటి కోసం కేంద్రం నుంచి నిధులు తెప్పించడానికి అవసరమైన పత్రాలు ఇచ్చి ఒప్పించడానికి జిల్లా అధికారుల బృందాన్ని ఢిల్లీలో మకాం పెట్టించారని, ఇరిగేషన్ అభివృద్ధిలోనూ ఆయన పాత్ర కీలకమని కొనియాడారు.

**4. పైలాన్ వివాదంపై స్పందన**

పైలాన్ విషయాన్ని రాజకీయంగా, కుల సమస్యగా మార్చడం బాధాకరమని మురళీకృష్ణ అన్నారు.  పి.వి నరసింహారావుపై ప్రేమ ఉన్నవారు ఆయన జయంతి రోజు విగ్రహం దగ్గరకు వెళ్లారా అని ప్రశ్నించారు. "దాశరథి మార్గం" శిలాఫలకాన్ని తుమ్మల పెట్టిస్తే దాన్ని కూలగొట్టించింది ఎవరని నిలదీశారు. బ్రాహ్మణుడు అయినందుకే మాట్లాడడం లేదా అని ప్రశ్నించారు.శ్రీనివాస నగర్‌లో మఠం ఆస్తులు మాయం, రాఘవ మహల్ రోడ్‌లో ప్రజా హితం కోసం బ్రాహ్మణుడు ఇచ్చిన 40 కోట్ల విలువైన ఆస్తి, సంస్కృత పాఠశాల రికార్డులకు పరిమితం కావడం వంటి అంశాలపై ఎందుకు మాట్లాడరని నిలదీశారు. ఇదేనా హిందూత్వం అంటూ కుల, మత రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.ముగింపు: మంత్రి తుమ్మల 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానానికి పైలాన్ ఎక్కడ ఏర్పాటు చేసినా అఖిల భారత బ్రాహ్మణ సర్వీస్ నెట్‌వర్క్ సమర్థిస్తుందని శనగపాటి మురళీకృష్ణ స్పష్టం చేశారు.